

వే. ప్రభాకర శాస్త్రి

మాస్టర్ C.V.V. నమస్కారమ్

గురుదేవ్ V.P.S. నమస్కారమ్

## నూతన యోగము (న్యూ యోగ)

# భృక్త రహిత తారక రాజయోగము

మీరు మృత్యువును జయించాలనుకుంటున్నారా ?

అవును ఎట్లా?






శ్రీవారు ఇంటిలో విశాలమయిన మండువాలో చంద్ర నక్షత్రాదులు, నీలాకాశము గోచరించుచుండగా, చల్లని గాలి వీచుచుండగా, నొక గోల్డుమెడల్ మడతమంచము మీద పలుచని పడుకపైన శయనించియుండి పడుక మీదను, క్రిందను చల్లిన మల్లెపూవులున్నవి. పట్టుతలగడ గలదు. తెల్లని పలుచనిపట్టు సెల్లా కప్పుకొని యుండిరి. మంచమునకు దోమతెర కప్పండెను.

లావు గాక, సన్నముగాక, పొట్టిగాక మఱీ పొడుగు గాక, నిమ్మపంటి చాయతో అరుణోదయ కాంతులు కడల్కొల్పుచున్న శ్రీవారిని జూడగానే నా యొడలు పులకరించెను. నేను చేర నరిగి పాదములు స్పృశించి కేలుదోయి మోడ్చి నమస్కరించితిని.

వే. ప్రభాకర శాస్త్రి
22-6-1916



పైన : మాస్టరు సి.వి.వి. క్రింద : శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి

(ఎడమ ప్రక్క : ప్రేయరులో కుడి ప్రక్క : దగ్గరగా)